ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 20-10-2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ ప్రజలందరూ ఈ పండుగ సీజన్ లో స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.
2. బీహార్ శాసనసభ ఎన్నికల రెండో దశలో నామినేషన్ దాఖలు ప్రక్రియ ఈ రోజుతో ముగుస్తుంది.
3. ఈ రోజు దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
4. ICC మహిళల వన్డే ప్రపంచ కప్ లో నిన్న ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో భారత్ పై ఇంగ్లాండ్ 4 పరుగుల తేడాతో విజయం సాధించింది.

--------------------------

**PM- SWADESHI**

దేశ ప్రజలందరూ ఈ పండుగ సీజన్ లో స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. MyGovIndia సామాజిక మాధ్యమ పోస్ట్‌కు సమాధానంగా ప్రధానమంత్రి... భారతీయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని చెప్తూ, ఇది స్వదేశీ అని గర్వంగా చాటి చెప్పాలని ఉద్ఘాటించారు. ప్రజలు తాము కొనుగోలు చేసిన వాటిని సామాజిక మాధ్యమంలో పంచుకోవాలని, తద్వారా ఇతరులను ప్రేరేపించడంలో తోడ్పడాలని కూడా నరేంద్ర మోదీ కోరారు. స్వయం సమృద్ధి, ఆర్థిక సాధికారతను బలోపేతం చేస్తూ, స్థానిక పరిశ్రమలు, చేతివృత్తులవారిని ప్రోత్సహించేందుకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమం నేపథ్యంలో ప్రధానమంత్రి ఈ విజ్ఞప్తి చేశారు. ఈ దీపావళికి, ప్రజలు స్వదేశీ ఉత్పత్తులను

మాత్రమే కొనుగోలు చేస్తామని, దేశంలోని స్థానిక కళాకారులకు మద్దతు ఇస్తామని ప్రతిజ్ఞ చేయాలని MyGovIndia సామాజిక మాధ్యమ పోస్టులో కోరింది.

**NSD**

------------------------

**BIHAR POLLS**

బీహార్ శాసన సభ రెండో దశలో నామినేషన్ దాఖలు ప్రక్రియ ఈరోజుతో ముగుస్తుంది. మొత్తం 243 స్థానాలకు గాను 122 నియోజకవర్గాలకు వచ్చే నెల 11న ఈ దశలో ఎన్నికలు జరుగుతాయి. మొదటి దశ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణకు కూడా ఈరోజే చివరి తేదీ. కాగా, మొదటి దశ అసెంబ్లీ ఎన్నికలు 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాలలో వచ్చే నెల 6వ తేదీన జరుగుతాయి. ఓట్ల లెక్కింపు వచ్చేనెల 14న జరుగుతుంది.

**NSD**

------------------------

**REV. ECI-OBSERVERS**

బీహార్‌లో ఎన్నికల ప్రక్రియతో పాటు ఇతర రాష్ట్రాల్లోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఉప ఎన్నికలను నిశితంగా పర్యవేక్షించాలని ఎన్నికల సంఘం కేంద్ర పరిశీలకులను కోరింది. జమ్మూ కాశ్మీర్‌లోని బుడ్గామ్, నగ్రోటా, రాజస్థాన్‌లోని అంటా, జార్ఖండ్‌లోని ఘట్సిలా, తెలంగాణలోని జూబ్లీ హిల్స్, పంజాబ్‌లోని తర్న్ తరణ్, మిజోరాంలోని డంపా, ఒడిశాలోని నువాపాడా నియోజక వర్గాలలో ఎన్నికలు పారదర్శకంగా, స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా చూడాలని పేర్కొంది. ఇప్పటికే పరిశీలకులు తమకు కేటాయించిన నియోజకవర్గాలను ఒకసారి సందర్శించారని కూడా ఎన్నికల సంఘం తెలిపింది.

**NSD**

------------------------

**ASHWINI- ANAND VIHAR VISIT**

దీపావళి, ఛత్ పండుగల నేపథ్యంలో ప్రయాణీకుల భద్రత, ఏర్పాట్లను సమీక్షించేందుకు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, రైల్వే అధికారులతో కలిసి నిన్న ఆనంద్ విహార్ రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. తన పర్యటన సందర్భంగా మంత్రి ప్రయాణికులతో సంభాషించి, ఏర్పాట్ల పట్ల వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. రైల్వే కార్యకలాపాలకు సంబంధించి తప్పుదారి పట్టించే వీడియోలను ప్రసారం చేయడం వల్ల, అవి ప్రయాణీకుల్లో గందరగోళాన్ని సృష్టిస్తాయని, అందువల్ల వాటిని షేర్ చేయవద్దని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సామాజిక మాధ్యమంలో రైల్వేల గురించి నకిలీ వీడియోలను ప్రసారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అశ్విని వైష్ణవ్ తెలిపారు.

**S/B VAISHNAV**

**NSD**

------------------------

**AYUSH OSTEOPOROSIS**

ఈరోజు ప్రపంచ ఆస్టియోపోరోసిస్ నివారణ దినాన్ని పాటిస్తున్నారు. ఆస్టియోపోరోసిస్‌ను నివారించేందుకు ఆయుర్వేదం, సమతుల్య పోషకాహారం, తేలికైన శారీరక వ్యాయామాన్ని అలవరచుకోవాలని దేశ పౌరులను, ముఖ్యంగా వృద్ధులు, రుతుక్రమం ఆగిపోయిన మహిళలను ఆయుష్ మంత్రిత్వ శాఖ కోరింది. ఈ పద్ధతులను అలవరచుకోవడం ద్వారా వ్యక్తుల ఎముకలు బలంగా అవుతాయని, ఎముకలు విరిగే ప్రమాదాన్ని తగ్గించవచ్చని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని ప్రభావితం చేస్తున్న ఈ వ్యాధిని ఎదుర్కోవడంలో ముందస్తు నివారణ చర్యలు, మెరుగైన జీవన శైలి కీలక పాత్ర పోషిస్తాయని ఆయుష్ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

------------------------

**DIWALI**

ఈరోజు దేశవ్యాప్తంగా దీపావళి పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచించే ఈ పండుగను ఇళ్ళు, దేవాలయాలతో పాటు ఇతర ప్రదేశాలలో దీపాలు వెలిగించి జరుపుకుంటారు. ఈ సందర్భంగా ప్రజలు లక్ష్మీదేవిని పూజిస్తారు. వివిధ నగరాల్లోని వీధులు, మార్కెట్లను రంగురంగుల లైట్లు, పూలతో అలంకరిస్తారు.

**NSD**

------------------------

**PREZ AND VP- DIWALI WISH**

దీపావళి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. మన దేశంలో దీపావళి అత్యంత ప్రజాదరణ పొందిన పండుగలలో ఒకటని, ప్రజలు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని ద్రౌపది ముర్ము తన సందేశంలో పేర్కొన్నారు. ఈ పండుగ అంధకారంపై వెలుగు, అజ్ఞానంపై జ్ఞానం, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని రాష్ట్రపతి అన్నారు. దీపావళిని సురక్షితంగా, బాధ్యతాయుతంగా, పర్యావరణహితంగా జరుపుకోవాలని ప్రతి ఒక్కరినీ కోరారు. ఈ దీపావళి అందరి జీవితాల్లో ఆనందం, శాంతి, శ్రేయస్సును తీసుకురావాలని ద్రౌపది ముర్ము ప్రార్థించారు. దీపావళి చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి సంకేతమని ఉపరాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. లక్ష్మీదేవి ప్రతి ఒక్కరికీ శాంతి, శ్రేయస్సు, మంచి ఆరోగ్యాన్ని అందించాలని రాధాకృష్ణన్ ప్రార్థించారు.ఈ వెలుగుల పండుగ ప్రజల జీవితాల్లో సామరస్యం, ఆనందం, శ్రేయస్సును వెలిగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షించారు.

**NSD**

------------------------

**EVE AYODHYA DEEPOTSAV**

ఉత్తరప్రదేశ్ లో నిన్న జరిగిన 9వ దీపోత్సవంలో భాగంగా, అయోధ్యలోని 56 ఘాట్లలో 26 లక్షల 17 వేల 215 దీపాలను వెలిగించి, ఉత్తరప్రదేశ్ గిన్నిస్ ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది. 2 వేల 128 మంది వేదాచార్యులు సరయు నది ఒడ్డున మహా హారతితో శ్లోకాలను పఠించి, మరో ప్రపంచ రికార్డును సృష్టించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా అనేక మంది మంత్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సదంర్భంగా ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ....

**S/B - YOGI**

**NSD**

------------------------

**IMD-WEATHER**

ఆంధ్రప్రదేశ్, కేరళ, మాహే, లక్షద్వీప్‌లలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకాల్ లతో పాటు అండమాన్, నికోబార్ దీవులలో ఎల్లుండి వరకు భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. తెలంగాణ, ఒడిశా, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, కర్ణాటకలలో ఈ రోజు, రేపు ఉరుములు, ఈదురు గాలులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

------------------------

**WOMEN'S CRICKET**

నిన్న ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో జరిగిన ICC మహిళల వన్డే ప్రపంచ కప్ పోటీలో ఇంగ్లాండ్ భారత జట్టుపై 4 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 289 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 284 పరుగులు

చేసింది. మొదట బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 288 పరుగులు చేసింది.

కాగా ఈరోజు నవీ ముంబైలోని డాక్టర్ డివై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో జరిగే మ్యాచ్ లో శ్రీలంక - బంగ్లాదేశ్ జట్లు పోటీ పడతాయి. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

------------------------

**REV. CRICKET IND VS AUS ODI**

భారత్ ఆస్ట్రేలియా జట్ల మధ్య నిన్న పెర్త్‌లో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో మొదటి వన్డే మ్యాచ్‌లో ఆస్ట్రేలియా- భారత జట్టుపై 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. భారత్ నిర్దేశించిన 131 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా కేవలం 21.1 ఓవర్లలోనే సాధించింది. కాగా ఈ సిరీస్‌లోని రెండవ మ్యాచ్ ఈ నెల 23న అడిలైడ్‌లో జరుగుతుంది.

**NSD**

------------------------

**SHUKLA MP-I 20.10.2025**

**PM - SWADESHI**

Prime Minister Narendra Modi has called upon citizens to ring in the festive season by buying Swadeshi products and celebrate the hard work of 140 crore Indians. Mr Modi also urged citizens to share on social media what they have bought during the festive season. Prime Minister said this will inspire others to also do the same. In reply to a post by MyGovIndia, Mr Modi emphasised the need to buy products made in India and proclaim - Garv Se Kaho Yeh Swadeshi Hai.

Prime Minister's appeal comes amid a nationwide movement to boost local industries and artisans, reinforcing the message of self-reliance and economic empowerment.

Supporting this initiative, MyGovIndia launched a special campaign titled "Celebrate Diwali and Empower Swadeshi," inviting citizens to take a

pledge to buy only Swadeshi products this festive season. The campaign emphasises the importance of supporting local artisans, whose craftsmanship and livelihoods are vital to India's cultural and economic fabric.

In its message, MyGovIndia highlighted that Prime Minister Modi is inspiring the nation to go Vocal For Local. This interactive campaign aims to create a ripple effect of awareness and pride among consumers, linking personal choice with national progress.

The Swadeshi movement, deeply rooted in India's freedom struggle, has regained momentum in recent years as a crucial pillar of the government's Atmanirbhar Bharat (self-reliant India) initiative. By promoting indigenous products, the campaign seeks to boost local economies, create jobs, and reduce dependence on imports.

**NET/CB/Anand/Akshit/0457**

**SHUKLA MP-I**

**20.10.2025**

**ASHWINI- ANAND VIHAR VISIT**

Railway Minister Ashwini Vaishnaw along with Railway Officers visited Anand Vihar railway station late last night to take stock of arrangements made for passengers in view of Diwali and Chhath Festivals. During the visit, he also interacted with passengers and asked for their feedback about the arrangement.

In a social media post, Mr. Vaishnaw said that Delhi stations receive a large number of passengers on Diwali and Chhath, and railways has made extensive arrangements for their comfort. He added that the holding area and large number of ticket counters have made their travel easier.

The Minister said that Railway Ministry has made similar facilities at other stations of Mumbai, Pune, Surat, Bengaluru, Secunderabad, which receive a large number of passengers.

**SB- ASHWINI VAISHNAW**

https://x.com/AshwiniVaishnaw/status/1979970420062441833?t=63QH1TdpgnvRe8-SXeQVhQ&s=19

**CB/RAHISUDDIEN/0412**

**SHUKLA** **MP-I**
**20-10-2025**

**PM-DIWALI**

Prime Minister Narendra Modi has extended greetings to countrymen on the occasion of Diwali. In a social media post, Mr. Modi wished that this festival of lights illuminate the lives of every citizen with harmony, happiness, and prosperity. The Prime Minister prayed that the spirit of positivity prevail all around the nation.

**PRIYA/0626**

**SHUKLA** **MP-I**
**20.10.2025**
**DIWALI - PREZ/VP**

President Droupadi Murmu and Vice President C P Radhakrishnan have extended their greetings to the nation on the occasion of Diwali. In her message, President Murmu said that Diwali is one of India's most popular festivals, and is celebrated with great zeal and enthusiasm. She added that the festival symbolizes the triumph of light over darkness, knowledge over ignorance, and good over evil. President further said that the festival of joy is an occasion for self-reflection and self-improvement and it gives the message of mutual affection and brotherhood. She has urged everyone to celebrate Diwali safely, responsibly and in an environment-friendly manner. President Murmu also prayed that this Diwali brings happiness, peace, and prosperity to all.

In his message, Mr Radhakrishnan said that Diwali celebrates the triumph of goodness over evil and knowledge over ignorance. He prayed to Goddess Lakshmi to shower her blessings of peace, prosperity, and good health on everyone.

**CB/ARZOO/AKSHIT/0508**

**SHUKLA** **MP-II** **20.10.2025**
**WOMEN'S CRICKET**

In Women's Cricket, England defeated India by four runs in the ICC ODI World Cup at the Holkar Stadium in Indore last night. Chasing a target of 289 runs set by England, India managed to score only 284 for six in 50 overs. Smriti Mandhana's 88, along with Harmanpreet Kaur's 70 and Deepti

Sharma's fifty kept the hosts in contention. Electing to bat, England scored 288 for eight wickets in stipulated 50 overs. Heather Knight's 109 off 91 balls formed the backbone of England's innings and ultimately proved to be the defining factor in the match. Heather was adjudged the Player of the match. For India, Deepti Sharma scalped four wickets and debutant Shree Charani took two.

The win assured an unbeaten England of a semi-final spot, joining Australia and South Africa. On the other hand, India must now win both their remaining games against New Zealand and Bangladesh to guarantee a semi-final berth in the World Cup.

Today, Sri Lanka will face Bangladesh at the Dr DY Patil Sports Academy in Navi Mumbai at 3 PM Indian Standard Time.

**SANYUKTA/NET/0504**

**PARAS::SWATI EP-I 19.10.2025**

**EVE BIHAR ELECTIONS V/C**

**(V/C DHARMENDRA)**

***Asaduddin Owaisi led AIMIM today released the first list of 25 candidates for Bihar Assembly Elections. Among them, former minister Monazir Hasan has already filed his nomination from the Munger constituency for the first phase. The state president, Akhtarul Iman, will contest from the Amour constituency in Purnea. Meanwhile, the Bharatiya Janata Party (BJP) has launched an intense election campaign with the help of its star campaigners. Senior BJP leader and Prime Minister Narendra Modi will kick off the party's assembly election campaign from Samastipur on 24th October. On the same day, he will also address a rally in Begusarai and later he will hold election rallies in Muzaffarpur and Chhapra on 30th October. Leaders of RJD, Congress and Left parties also held public meetings in various parts of the state. Dharmendra Kumar Rai Akashvani News Patna.***

**<><><>DHARMENDAR/PATAN/MAIL/2030**

**PARAS::SWATI EP-I 19.10.2025**

**EVE AYODHYA DEEPOTSAV**

Uttar Pradesh achieved the Guinness World Record by lighting 26 lakh 17 thousand 215 diyas on 9th Deepotsav today at 56 ghats of Ayodhya, including the Ram Ki Paidi. This year another world record was created, in which 2,128 Vedacharyas performed Maha Aarti and recited shlokas on the banks of the Saryu River. Chief Minister Yogi Adityanath and several ministers graced the event. A report....

**(V/C- OM AWASTHI)**

***On the eve of Diwali, Ayodhya once again witnessed world record by lighting more than 26 lakh lamps on the deepotsav. CM Yogi Adityanath said that these Diya’s are symbols of the victory of faith over 500 years of darkness. Along with the festival of lights in Ayodhya, more than 1 crore 51 lakh Diya’s are being lit across the state today.***

**Byte...**

***The Laser & Drone Show was also organized in the evening. Around 1,100 'Swadeshi' drones projected images of the Ramayana into the sky. OM AWASTHI LUCKNOW.***

**<><>OM AWASTHI/ LUCKNOW/MAIL/1956**

**PARAS EP-I 19-10-2025**
**REV. ECI-OBSERVERS**

The Election Commission has asked the central observers to closely monitor the entire election process in Bihar and bye-elections in 8 Assembly Constituencies in other states to ensure a transparent, free and fair conduct of elections. The eight assembly constituencies are Budgam and Nagrota in Jammu and Kashmir, Anta in Rajasthan, Ghatsila in Jharkhand, Jubilee Hills in Telangana, Tarn Taran in Punjab, Dampa in Mizoram and Nuapada in Odisha. As per the Commission, all observers have already completed their first round of visits to their allotted constituencies and now they are back stationed in their respective constituencies. More from our correspondent:

**V/C-AKSHIT**

***The Commission has deployed 121 General Observers and 18 Police Observers for first phase and 122 General Observers along with 20 Police Observers for second phase for the ensuing***

***Assembly Election in Bihar. Besides, 8 General and 8 Police Observers have also been appointed for the Bye-elections. Observers have been instructed to remain fully accessible to political parties, candidates, and voters to address their grievances. Observers have also been instructed to visit polling stations, and ensure the implementation of the initiatives taken by the Commission for the convenience of the voters. The First phase election in Bihar will be held on 6th November while the second phase will be conducted on 11th of next month along with the by-polls in 8 assembly seats. The counting of votes will take place on 14th of November. With Anand Kumar, Akshit Vedyan, Akashvani News, Delhi.***

**AKSHIT/ANAND/1913**

**SHUKLA MP-I**

**20.10.2025**

**BIHAR POLLS**

The filing of nominations for second phase of assembly elections in Bihar will end today. Out of a total 243 seats, 122 constituencies will go to polls in this phase on 11th of November.

Today is also last date for withdrawal of candidature for the first phase of Assembly elections. 121 constituencies spread over 18 districts will go to polls in the first phase on 6th November. The counting of votes will be taken up the 14th of November.

CB/**DHARMENDRA/PATNA/MAIL/0550**